


# కరపత్రం


SINCE 2014

మంగళవారం జనవరి 28 2025 | సంపుటి :0 | సంచిక : 107 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4

## 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'పై హైకోర్టులో పిటిషన్

- తెలంగాణ ప్రభుత్వ పథకం 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'పై హైకోర్టు లో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది.
- నారాయణపేటకు చెందిన గవినోళ్ల శ్రీనివాస్ పిటిషన్ వేశారు.

2లో



## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం.. తిరుపతన్నకు బెయిల్



2లో

# రాజ్యాంగాన్ని రక్షిస్తం..

## రిజర్వేషన్లు కాపాడుతం : సీఎం రేవంత్ రెడ్డి





- బీజేపీ హిడెన్ ఎజెండాతో పనిచేస్తోంది
- 400 సీట్లొస్తే రాజ్యాంగం, రిజర్వేషన్లు రద్దు చేయాలనుకుంది
- ప్రజలు చైతన్యవంతులైండ్రు ..240 మాత్రమే ఇచ్చారు
- వాళ్లకు అంబేద్కర్ పేరు, రాజ్యాంగం, రిజర్వేషన్లు నవ్వులాట అయ్యాయి
- ఇండోర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షిస్తుందని, రిజర్వేషన్లు కాపాడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ ( జనవరి 27) మధ్య ప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీకి హాజరైన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ, అమిత్ షా రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల సమయంలో బీజేపీ 400 సీట్లు అడిగిందని, అబ్ కీ బార్ చార్ సౌ పార్ అనే నినాదంతోనే ప్రజల్లోకి వెళ్లిందని అన్నారు.

ప్రజలు వాళ్ల కుట్రలను గ్రహించే 240 సీట్లకు పరిమితం చేశారని సీఎం రేవంత్ చెప్పారు. రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణ బీజేపీ విధానమని పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డ నాటి నుంచి బీజేపీ నేతలు ఆందోళనలో ఉన్నారని అన్నారు. 2025 వాళ్లకు కీలకంగా మారిందని అన్నారు. బీజేపీ కుట్రలను తిప్పికొట్టేందుకే తాము జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహిస్తున్నామని సీఎం చెప్పారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలోనూ రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణే ధ్యేయమని చెప్పారని, దానికి కట్టుబడే కాంగ్రెస్ పార్టీ పోరాటాలు సాగిస్తోందని అన్నారు. బీజేపీకి అంబేద్కర్ పేరు అన్నా.. రాజ్యాంగం, రిజర్వేషన్లు అన్నా నవ్వులాటగా మారాయని అన్నారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి తదితరులు ఉన్నారు.

2లో

## ఇది ఎన్నికల సభ కాదు.. ఒక యుద్ధం

## కమలాపూర్‌లో ఢీకొన్న ఆర్టీసీ బస్సు-ట్రాలీ: 13 మంది కూలీలకు తీవ్రగాయాలు




కమలాపూర్: హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని అంబాల వద్ద సోమవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు, ట్రాలీ ఆటో ఢీకొన్న ఘటనలో 13 మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే క్షతగాత్రులను అంబులెన్సుల్లో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## ఈ సిపాయిలు తీసుకొచ్చిన పెట్టుబడులను చూసి.. మనకు అజీర్తి అయిందట : కేటీఆర్



- ఈ సిపాయిలు తీసుకొచ్చిన పెట్టుబడులను చూసి మనకు అజీర్తి అయిందట.. మనం ఈనో తాగాలట అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెసోళ్లు పెట్టిన హోర్డింగ్‌లను చూసి ఏడ్వాలో.. నవ్వాలో అర్థం కావడం లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం కేటీఆర్ ప్రసంగించారు.

2లో

హైదరాబాద్ : రేవంత్ రెడ్డి నువ్వు తెలంగాణ ఉద్యమంలో ఉల్టా ఉన్నావు.. తుపాకీ పట్టుకుని విద్యార్థుల మీదకు గురిపెట్టావు. ఉద్యమంలో కాంగ్రెస్, టీఆర్ఎస్‌కు తేడా ఏందంటే.. 9 నెలల పాటు ఒక తల్లి బిడ్డను ఎలా మోస్తదో.. పురిటినొప్పులు పడుతూ ఒక బిడ్డకు ఎలా జన్మనిస్తదో.. అలానే టీఆర్ఎస్ కూడా కేసులు ఎదుర్కొని, దెబ్బలు తిని, ఎదురుదెబ్బలు తిని, అవమానాలకు గురై 14 ఏండ్లు పాటు తెలంగాణ ప్రజలను ఐక్యం చేసి.. చావు నోట్లో తలపెట్టి.. తల్లి పాత్ర పోషించి, పురిటినొప్పులు పడి తెలంగాణ అనే బిడ్డకు జన్మనిచ్చిన పాత్ర టీఆర్ఎస్‌ది. తెలంగాణ ఉద్యమంలో నీ కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏంది..

## రేషన్ ఇచ్చేది కేంద్రమైతే రాష్ట్ర ప్రభుత్వం ఫొటో ఎందుకు?:



హైదరాబాద్: కేంద్ర సంక్షేమ పథకాలకు కేంద్ర ప్రభుత్వం పేర్లనే రాష్ట్రాలు పెట్టాలని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తే ఇందిరమ్మ పేరు ఎలా పెడతారని ప్రశ్నించారు. రేషన్ ఇచ్చేది కేంద్రమైతే రాష్ట్ర ప్రభుత్వం ఫొటో ఎందుకు పెడుతున్నారన్నారు. పేదల ఇళ్ల కోసం కాకుండా పేర్ల కోసం కాంగ్రెస్ నేతలు పాకులాడుతున్నారని విమర్శించారు. ఇస్తామన్న ఆరు గ్యారంటీలు ఇంకా ఎందుకు అమలు చేయట్లేదని నిలదీశారు.

"రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రగతికి సహకరిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేర్లను మార్చేస్తోంది. మాకు ఎలాంటి భేషజాలు లేవు.. కేంద్రం, రాష్ట్రం కలిస్తేనే అభివృద్ధి. పద్మ అవార్డులు స్థాయి ఉన్న వారికి ఇస్తాం. గద్దర్‌కు అవార్డు ఎలా ఇస్తాం? భాజపా కార్యకర్తలను, పోలీసులను చంపిన వారికి అవార్డులు ఎలా ఇస్తాం. తెలంగాణ సెంటిమెంట్‌తో లాభపడింది ఎవరో ప్రజలకు తెలుసు" అని బండి సంజయ్ అన్నారు.

# మాట తప్పడం.. మడిమ తిప్పడం..

## ఇదేనా కాంగ్రెస్ మార్కు పాలన: హరీశ్ రావు



హైదరాబాద్: పథకాల అమలులో ఎన్ని సార్లు మాట మారుస్తారని, ఎన్ని సార్లు ప్రజలను మోసం చేస్తారని కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. మాట తప్పడం, మడిమ తిప్పడం.. ఇదేనా కాంగ్రెస్ మార్కు పాలన అంటూ ధ్వజమెత్తారు. అధికారంలోకి రాగానే 2023, డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని ఎన్నికల సందర్భంగా ప్రకటించారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత దానికి 2024, ఆగస్టు 15కు వాయిదావేశారు. తీరా ఆ తేదీ వచ్చేనాటికి దసరా వరకు మాఫీ చేస్తామని మాటమార్చారని విమర్శించారు. నేటికీ 20 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ అందలేదని చెప్పారు.

2లో

## సమ్మెదిశగా అడుగులు వేస్తున్న తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘాలు




హైదరాబాద్: తమకు ఇచ్చిన హామీలను సాయంత్రంలోగా అమలు చేయాలంటూ తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు ప్రభుత్వానికి సమ్మె నోటీసులు ఇవ్వనున్నాయి. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, 2 పీఆర్సీలు అమలు చేయాలంటూ సమ్మె నోటీసులు ఇవ్వాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఈ మేరకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు ఆర్టీసీ జేఏసీ సహా బీకేయూ, బీడబ్ల్యూయూ, కేపీ కార్మిక సంఘాలు మరికాసేపట్లో సమ్మె నోటీసులు ఇవ్వనున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు బస్ భవన్ వద్దకు చేరుకున్నారు. అక్కడ పోలీసులు భారీగా మోహరించారు.

## కర్తవ్యపథ్‌లో భారత ఆర్మీ 'డేర్‌డెవిల్స్' వరల్డ్ రికార్డు



కర్తవ్యపథ్‌లో భారత ఆర్మీ డేర్‌డెవిల్స్ సరికొత్త రికార్డు నెలకొల్పింది. దిల్లీ: భారత ఆర్మీకి చెందిన 'డేర్ డెవిల్స్' సరికొత్త రికార్డు నెలకొల్పింది. కదిలే మోటార్ బైక్‌లపై హ్యూమన్ పిరమిడ్‌తో వరల్డ్ రికార్డు నమోదు చేసింది. దిల్లీలోని కర్తవ్యపథ్‌లో డేర్‌డెవిల్స్ ఈ అసాధారణ ఘనతను సాధించింది. 20.4 అడుగుల ఎత్తులో నిర్వహించిన ఈ ఫీట్‌లో మొత్తం 40 మంది పాల్గొన్నారు.
7 మోటార్ వాహనాలపై నిలబడి కర్తవ్యపథ్‌లోని విజయ్‌చౌక్ నుంచి ఇండియా గేట్ వరకు 2 కిలోమీటర్ల మేర రైడ్ కొనసాగించారు. వీరిలో సిగ్నల్స్ కార్ప్స్ ఆర్మీ హెడ్ లెఫ్టినెంట్ జనరల్ కె.వి.కుమార్ కూడా ఉన్నారు. తాజా ఫీట్‌తో డేర్‌డెవిల్స్.. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌తో పాటు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇలా 33 ప్రపంచ రికార్డులను సాధించింది. 1935లో డేర్‌డెవిల్స్ ప్రారంభమైంది. నాటినుంచి నేటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 1,600సార్లు మోటార్ సైకిళ్లపై ప్రదర్శనలను ఇచ్చింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించే పరేడ్, ఆర్మీ డే పరేడ్‌లు ఇలా వివిధ మిలిటరీకి సంబంధించిన ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో ఆకట్టుకునేలా ప్రదర్శనలిచ్చింది.

## ప్రియుడిని చంపిన కేసులో యువతికి ఉరి శిక్ష..!



బాయ్‌ఫ్రెండ్‌ను చంపిన కేసులో ఓ యువతికి కేరళ కోర్టు ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది.
తిరువనంతపురం: ప్రియుడిని హత్య చేసిన కేసులో కేరళలోని తిరువనంతపురం న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. ఈ కేసులో యువతికి ఉరి శిక్ష విధించింది. అంతేకాకుండా, ఆమెకు సహకరించిన బంధువులకు మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.
తమిళనాడులోని కన్యాకుమారి జిల్లాకు చెందిన గ్రీష్మ (24).. తిరువనంతపురానికి చెందిన రాజ్ అనే యువకుడితో కొంతకాలం ప్రేమాయణం సాగించింది. ఈక్రమంలోనే 2022లో ఆమెకు ఆర్మీలో పనిచేసే మరో వ్యక్తితో పెళ్లి నిశ్చయమైంది. అయినప్పటికీ రాజ్‌తో ప్రేమను కొనసాగించింది. వివాహ సమయం సమీపిస్తుండడంతో అతడిని దూరం పెట్టేందుకు ప్రయత్నించింది. అయితే ఆమెను వదులుకునేందుకు రాజ్ నిరాకరించాడు.
దీంతో ప్రియుడి అడ్డును పూర్తిగా తొలగించుకునేందుకు హత్య చేయాలని నిర్ణయించుకుంది. రాజ్‌ను ఇంటికి పిలిచి అతడికి ఇచ్చిన జ్యూస్‌లో విషం కలిపింది. అది తాగిన అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ హత్యకు సంబంధించి సాక్ష్యాలను చెరిపివేసేందుకు ప్రయత్నించింది. తన కుటుంబసభ్యుల సహాయంతో హత్యకు పాల్పడింది. ఈ ఘటన సంచలనంగా మారింది.
ఈ కేసులో సాక్ష్యాధారాలను పరిశీలించిన తిరువనంతపురం కోర్టు.. ఇటీవల గ్రీష్మను దోషిగా తేల్చింది. తాజాగా ఆమెకు ఉరిశిక్షను ఖరారు చేస్తూ సంచలన తీర్పు వెలువరించింది. యువకుడి హత్యలో ఆమెకు సహాయం చేసిన కుటుంబసభ్యులకు కూడా మూడేళ్లు జైలు శిక్ష విధించింది. తగిన సాక్ష్యాధారాలు లభించకపోవడంతో దోషి తల్లిని నిర్దోషిగా విడుదల చేసింది.

## అమిత్‌షాపై వ్యాఖ్యల కేసు.. సుప్రీంలో రాహుల్ గాంధీకి ఊరట

దిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఎన్నికల ర్యాలీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాపై రాహుల్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ గతంలో పరువునష్టం కేసు దాఖలైంది. ఈ కేసులో ఝార?ండ్‌లోని ట్రయల్ కోర్టు విచారణపై తాజాగా సుప్రీంకోర్టు స్టే విధించింది.
2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా అమిత్ షా గౌరవానికి భంగం కలిగించేలా రాహుల్ వ్యాఖ్యలు చేశారంటూ భాజపా నేత నవీన్ ఝా ఫిర్యాదుచేశారు. దీనిపై ట్రయల్ కోర్టు విచారణను రద్దు చేయాలంటూ ఝార?ండ్ హైకోర్టును రాహుల్ ఆశ్రయించారు. అయితే ఆయన అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది.

## 'సంజయ్‌రాయ్‌కు మరణశిక్ష కోరలేదు': ఆర్జీ కర్ బాధితురాలి తల్లిదండ్రులు

ఆర్జీకర్ హత్యాచార ఘటనలో దోషి సంజయ్ రాయ్‌కు మరణశిక్ష విధించాలని తాము కోరలేదని బాధిత కుటుంబం హైకోర్టుకు వెల్లడించింది.
కోల్‌కతా: ఆర్జీకర్ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కేసును సోమవారం కలకత్తా హైకోర్టు విచారించింది. దోషికి మరణశిక్ష విధించాలని కోరడం లేదని ఈసందర్భంగా మృతురాలి తరఫు న్యాయవాది న్యాయస్థానానికి వెల్లడించారు.
గతఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీకర్ ఆసుపత్రిలో వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన కేసుపై ఇటీవల విచారణ జరిపిన కోల్‌కతాలోని సియాల్దా కోర్టు దోషి సంజయ్‌రాయ్‌కు జీవితఖైదు విధించింది. ఇది అరుదైన కేసు పరిధిలోకి రాదని వ్యాఖ్యానించింది. ఈ తీర్పుపై అసంతృప్తి వ్యక్తంచేసిన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ.. దోషికి ఈ శిక్ష సరిపోదన్నారు. మరణశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ బెంగాల్ సర్కార్ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. ప్రభుత్వంతో పాటు సీబీఐ కూడా ఇదే డిమాండ్‌తో స్థానిక కోర్టు తీర్పును



సవాల్ చేసింది.
ఈ నేపథ్యంలో ఈ రోజు హైకోర్టులో విచారణ జరిగింది. బాధిత కుటుంబం తరఫు న్యాయవాది తన వాదన వినిపించారు. దోషికి మరణశిక్ష విధించాలని జూనియర్ వైద్యురాలి తల్లిదండ్రులు కోరడం లేదని న్యాయస్థానానికి తెలిపినట్లు సమాచారం. తమ కుమార్తె ప్రాణాలు కోల్పోయినంత మాత్రాన దోషికూడా చనిపోవాలనేది తమ ఉద్దేశం కాదని వారు వెల్లడించినట్లు తెలుస్తోంది.

## భారత విద్యారంగం సర్టిఫికేట్ల వ్యవస్థగా మారింది: రాహుల్ గాంధీ

భోపాల్: భాజపా , ఆర్ఎస్ఎస్‌లపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో స్వాతంత్ర్యం పూర్వం నాటి పరిస్థితులను కోరుకుంటున్నాయని ఆరోపించారు. ప్రజలను మరోసారి బానిసలుగా మారుస్తున్నారని ఆరోపణలు చేశారు. మధ్యప్రదేశ్‌లోని మహులో నిర్వహించిన సభలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
"ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ రాజ్యాంగంపై దాడికి పాల్పడుతున్నారు. భాజపా, ఆర్ఎస్ఎస్ నుంచి కాంగ్రెస్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తోంది. దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నాటి పరిస్థితులను భాజపా, ఆర్ఎస్ఎస్ మళ్లీ కోరుకుంటున్నాయి. దళితులు, వెనుకబడిన వర్గాలు, ఆదివాసీలు, పేదలను మరోసారి బానిసలుగా మారుస్తున్నాయి. రాజ్యాంగం మారిన రోజు ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు ఉండవు" అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

**ఎక్కడా ఉపాధి ఉండదు..**

ఈ సందర్భంగా రాహుల్ దేశ విద్యా వ్యవస్థ గురించి ప్రస్తావించారు. "ప్రైవేటు వ్యవస్థలో విద్య, వైద్య రంగాల యాజమాన్యం ఎవరి చేతిలో ఉంది..? మన భారత విద్యా రంగం స్టాంపులు, సర్టిఫికేట్ల వ్యవస్థగా మారింది. సర్టిఫికేట్లు వస్తే.. ఉద్యోగాలు వస్తాయని కోట్లాది మంది ప్రజలు భావిస్తున్నారు. ఇదంతా పచ్చి అబద్ధం. అలా చేస్తే మీ పిల్లలు దేశంలో ఎలాంటి ఉపాధి పొందలేరు.



ఈ బిలియనీర్లు దేశ ఉపాధి వ్యవస్థను నాశనం చేస్తున్నారు" అని ఆరోపించారు.

**డ్రైవర్ల కుమార్తెల వివాహానికి రూ.లక్ష.. వారికి ఉచిత ప్రయాణం: ఆప్ మేనిఫెస్టో**

మరోవైపు, ఆర్ఎస్ఎస్ నేతలపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విరుచుకుపడ్డారు. "ప్రస్తుతం హస్తం పార్టీని తప్పుపడుతున్న ఆర్ఎస్ఎస్ నేతలు స్వాతంత్ర్యం కోసం ఎటువంటి పోరాటం కూడా చేయలేదు. పేదరికం, నిరుద్యోగం నుంచి ప్రజలు విముక్తి పొందాలంటే రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి" అని ప్రజలకు పిలుపునిచ్చారు.

# రాజ్యాంగాన్ని రక్షిస్తం..

## రిజర్వేషన్లు కాపాడుతం : సీఎం రేవంత్ రెడ్డి

**తెలంగాణలో కులగణన పూర్తి**
**పేదలకు అండగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం**
**మోదీ సర్కారుకు వ్యాపారులే ముఖ్యం**
**బీజేపీవి రాజ్యాంగ వ్యతిరేక విధానాలు**
**స్వాతంత్రోద్యమాన్ని అవమానించేలా మోహన్ భగవత్ వ్యాఖ్యలు**
**అమిత్? షా అంబేద్కర్ ను అవమానించారు**
**రిజర్వేషన్లలో ఓబీసీలకు తీవ్ర అన్యాయం**
**ఇండోర్ లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**
**ఇది ఎన్నికల సభ కాదు.. ఒక యుద్ధం: సీఎం రేవంత్**

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలుస్తుందని, వారికి అండగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. తాము అధికారంలో ఉన్న తెలంగాణలో కులగణన సర్వేను విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. రిజర్వేషన్లలో ఓబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు, ఓబీసీలకు న్యాయం జరిగేలా పోరాడుతామని అన్నారు. ఇవాళ ఇండోర్ లో నిర్వహించిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. మోదీ సర్కారుకు వ్యాపారులే ముఖ్యమని విమర్శించారు. బీజేపీ రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని అన్నారు. స్వాతంత్రోద్యమాన్ని అవమానపర్చేలా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు.
అమిత్ షా సాక్షాత్తూ పార్లమెంటులోనే అంబేద్కర్ ను అవమాన పర్చారని అన్నారు. దేశంలో 90% మందికి



చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కడం లేదని, జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని రాహుల్ గాంధీ చెప్పారు. రిజర్వేషన్లలో ముఖ్యంగా ఓబీసీలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. మోదీ ప్రభుత్వం దేశంలోని విద్యా వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. జీఎస్టీ పేరుతో ప్రజలను లూటీ చేస్తోందని అన్నారు. కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తాము పోరాడుతున్నామని రాహుల్ గాంధీ చెప్పారు.
ఇది ఎన్నికల సభ కాదు యుద్ధం: సీఎం
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణకు తామంతా రాహుల్ గాంధీ వెన్నంటి పోరాడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది ఎన్నికల ర్యాలీ కాదని, ఒక యుద్ధమని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ పోరాటం చేస్తున్నామని చెప్పారు. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. రాహుల్ గాంధీ ఈ పరిణామాన్ని గ్రహించే పోరాడుతున్నారని చెప్పారు. గజనీ మహమ్మద్ హిందుస్థాన్?ను దోచుకునేందుకు యత్నించినట్టు మోదీ రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ పేరుతో కొనసాగుతున్న బ్రిటీష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు రాహుల్ పోరాడుతున్నారని చెప్పారు. ఇది గాంధీ పరివార్, గాడ్సే పరివార్ ల మధ్య సాగుతున్న యుద్ధమని రేవంత్ రెడ్డి అన్నారు.

## ఈ సిపాయిలు తీసుకొచ్చిన పెట్టుబడులను చూసి.. మనకు అజీర్తి అయిందట : కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

ఉంటే గింటే ఆ మంత్రసాని పాత్ర పోషించింది అని కేటీఆర్ తెలిపారు.
నీవు పెట్టుబడులు తెస్తే అందరికంటే ఎక్కువగా సంతోషపడుతాం. రూ. లక్షా 78 వేల కోట్లు అని బిల్డప్ ఇచ్చుడు కాదు.. 2024లో ఇట్లనే చెప్పారు.. రూ. 42 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. కానీ ఇవాళ ప్రజలు మీ మీద అనుమాన పడుతున్నారు. నేతి బీరకాయలో ఎంత నెయ్యి ఉంటదో.. కాంగ్రెస్ పార్టీ 420 హామీల్లో కూడా వాస్తవం అంతే ఉంటది అని. 42 వేల కోట్ల పెట్టుబడులు అని చెప్పినా.. ఇప్పటికీ ఒక్కటి కూడా రాలేదు.. కాబట్టి నిన్ను ఎవరు నమ్ముతలేరు. ప్రభుత్వ, ప్రజల పైసలతో హోర్డింగ్స్ పెడుతున్నవ్.. మా బొమ్మలు ఎందుకు.. చేతనైతే నీ బొమ్మ పెట్టుకో. రేవంత్ రెడ్డి చేతనైతే ఎప్పుడు పెట్టుబడులు వస్తాయో చెప్పు.. మా పిల్లలకు ఉద్యోగాలు ఎప్పుడు వస్తాయో చెప్పు. మా కంటే ఎక్కువ చేసి చూపెడితే మీకు సన్మానం కూడా చేస్తాను అని కేటీఆర్ పేర్కొన్నారు.
నిన్న కొడంగల్‌లో ఒకటే స్పీచ్‌లో రెండు మాటలు మాట్లాడిండు.. తెల్లారే వరకు అందరికి రైతు భరోసా పైసలు పడుతవి అని చెప్పిండు.. 15 నిమిషాల్లో మాట మార్చిండు.. రేవంత్ రెడ్డిని చూస్తే డౌటస్తుంది.. అపరిచితుడు సినిమాలో రాము, రెమోలా ఉన్నాడు. అందరికీ తెల్లారే వరకు డబ్బులు పడుతవి అని అన్నాడు.. పది నిమిషాల్లోనే మాట మార్చి 31 వరకు అన్నాడు. ఏడాది మళ్లీ చెప్పలేదు. కాబట్టి వీరి మాటలకు గ్యారెంటీ లేదు. మార్చి 31 డెడ్‌లైన్ ఎందుకు పెట్టిండో తెలుసా.. ఓట్ల కోసం. 12786 గ్రామపంచాయతీలు ఉంటే 612 గ్రామాల్లోనే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తడంట అని కేటీఆర్ పేర్కొన్నారు.

## 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'పై హైకోర్టులో పిటిషన్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: భూమి లేని రైతు కూలీలలకు ఏటా రూ.12వేలు చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం రూపొందించిందని.. మున్సిపాలిటీల పరిధిలో ఉన్న రైతు కూలీలకు డబ్బులు ఇవ్వడం లేదని పిటిషనర్ పేర్కొన్నారు.
రాష్ట్రంలో 129 మున్సిపాలిటీల్లో 8లక్షల మందికి పైగా రైతు కూలీలు ఉన్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ కోర్టుకు తెలిపారు. గ్రామాల్లో ఉన్న రైతు కూలీలకు ఇచ్చి మున్సిపాలిటీల్లోని వారికి ఇవ్వకపోవడం సరికాదన్నారు. రైతు కూలీలు ఎక్కడ ఉన్నా అందరూ సమానమేనని చెప్పారు. కేవలం గ్రామాల్లో ఉన్న రైతు కూలీలకే ఈ పథకం వర్తింపజేయడం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమన్నారు. అనంతరం హైకోర్టు స్పందిస్తూ 4 వారాల్లో మున్సిపాలిటీల్లోని రైతు కూలీలను 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకంలోకి తీసుకోవాలని ఆదేశించింది. ఈమేరకు సీఎస్‌కు ఆదేశాలు జారీ చేసింది.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం.. తిరుపతన్నకు బెయిల్

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అదనపు ఎస్పీ తిరుపతన్నకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. 10 నెలలుగా పిటిషనర్ జైలులో ఉన్నారని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలు చేశారన్నారు. ఇంకా జైలులో ఉండాల్సిన అవసరం కనిపించడం లేదని పేర్కొంది.
"ట్రయల్‌కు తిరుపతన్న పూర్తిగా సహకరించాలి, జాప్యం చేయడానికి ప్రయత్నించవద్దు. సాక్షులను ప్రభావితం చేసినా, కేసులో ఆధారాలు చెరిపేయడానికి ప్రయత్నించినా రాష్ట్ర ప్రభుత్వం బెయిల్ రద్దుకు కోర్టును ఆశ్రయించవచ్చు. పాస్‌పోర్టు రద్దు సహా ఇతర బెయిల్ షరతులు అన్నింటినీ ట్రయల్ కోర్టు ఇస్తుంది" అని సుప్రీంకోర్టు తెలిపింది. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది లూథ్రా వాదనలు వినిపించారు. ఫోన్ ట్యాపింగ్‌లో తిరుపతన్నే ప్రధాన నిందితుడని ఆయన తెలిపారు. దీనిలో ఆయన పాత్రపై దర్యాప్తునకు మరో 4 నెలల సమయం పడుతుందన్నారు. కొంత మంది కీలక సాక్షులను ఇంకా విచారించాల్సి ఉందని చెప్పారు. ఈ నేపథ్యంలో తిరుపతన్నకు బెయిల్ ఇవ్వొద్దన్నారు. రాజకీయ నేతల ఆదేశాలతో హైకోర్టు జడ్జిల ఫోన్లు కూడా ఆయన ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. ఆధారాలు చెరిపేయడంలో కూడా కీలకంగా ఉన్నారన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ఆధారాలన్నీ ధ్వంసం చేశారని వివరించారు. తిరుపతన్న పాస్‌పోర్టును వెంటనే సరెండర్ చేసేలా ఆదేశాలు ఇవ్వాలన్నారు. కేసులో కీలకమైన ఇద్దరు నిందితులు ఇప్పటికే విదేశాలకు పారిపోయారని లూథ్రా తెలిపారు.

## మాట తప్పడం.. మడిమ తిప్పడం..

మొదటిపేజీ తరువాయి

ఇప్పుడు తీసుకుంటే రైతుబంధు రూ.10 వేలు, అదే డిసెంబర్ 9 తర్వాత అయితే రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామంటూ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఊదరగొట్టారని విమర్శించారు.
వానాకాలం రైతు భరోసా ఎగరవేశారని చెప్పారు. యాసంగి భరోసా సంక్రాంతికి ఇస్తామని



చెప్పారని, దానిని జనవరి 26కు అంటూ మాట మార్చారని తెలిపారు. ఇప్పుడు మార్చి 31 వరకు అంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్ రైతుబంధు ఇచ్చి రైతన్నకు దన్నుగా నిలిస్తే, దాన్ని ఎగ్గొట్టి రేవంత్ రెడ్డి రైతులకు భరోసా లేకుండా చేసిండని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఆసరా రూ.4 వేలు, తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2,500, విద్యా భరోసా కార్డు, ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇవన్నీ ఇందిరమ్మ రాజ్యంలో ఏమయ్యాయో ఆ ఇందిరమ్మకే తెలియాలంటూ హరీశ్ రావు ట్వీట్ చేశారు.

## హామీలను అమలు చేయలేని కాంగ్రెస్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన రేషన్ కార్డులలో నరేంద్ర మోడీ లేకపోతే ఆందోళన తప్పదు

– బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జనవరి 27**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి సంవత్సరం కాలం అయిపోయిన తర్వాత కూడా వారు ఇచ్చిన 6 హామీలను అమలు చేయకుండా , తెలంగాణకు కేంద్రం అనేక పథకాలు ఇస్తున్నప్పటికీ వాటిని కేంద్రం ఇస్తున్నట్లు చెప్పకుండా , కేవలం కాంగ్రెస్ పార్టీ సొంత డబ్బాతో కాలయాపన చేస్తున్నదని , ఇంతవరకు తెలంగాణలో కేంద్రం ఇచ్చే నిధులు కాకుండా వారు ఎలాంటి అభివృద్ధి చేయని ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో తోపాటు నూతన రేషన్ కార్డులలో నరేంద్ర మోడీ ఫోటో ను పెట్టి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు చేయాలని జమ్మికుంట మండల బిజెపి అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ విప్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్న చందుర్తి డిప్యూటీ తాహసిల్దార్ కె శ్రీలత



**కరపత్రం ప్రతినిధి సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా జనవరి 27 : చందుర్తి మండలం లోని తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న కే శ్రీలతకు ఆదివారం 26 గణతంత్ర దినోత్సవం రోజున పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహజాన్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు ప్రశంస పత్రం అందుకున్నారు ఈ స్ఫూర్తితో మరింత సేవ చేయాలని సూచించారు.

## లద్నాపూర్ గ్రామ భూనిర్వాసితులు వెంటనే ఖాళీ చేయాలి

**కరపత్రం రామగిరి ప్రతినిధి జనవరి 27**



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో 104 ఎకరాల భూసేకరణ పూర్తి కాగా, దీనికి సంబంధించి 2015 సంవత్సరంలో ఇచ్చిన అవార్డు ప్రకారం సంబంధిత భూ సేకరణ అధికారి ద్వారా భూనిర్వాసితులకు చెల్లించిన 90 కోట్ల రూపాయల పరిహారంతో పాటు, 2020 సంవత్సరంలో ఆర్ అండ్ ఆర్ చట్ట ప్రకారం రావాల్సిన 55 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణయోగ్యమైన ప్లాట్లను కూడా వారికి కేటాయించడం జరిగిందని రామగుండం-3 ఏరియా ఎస్టేట్స్ విభాగాధిపతి కె.ఐలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ప్రాజెక్ట్ విస్తరణ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న బ్లాస్టింగ్, తదితర పనుల వలన సమీపంలో ఉన్న గృహాలకు ప్రమాదం పొంచి ఉన్నందున, అంతేకాకుండా గత కొద్ది రోజుల క్రితం సంభవించిన భూప్రకంపనల వలన ఏర్పడిన పగుళ్లతో కూడా ప్రమాదం పొంచి ఉన్నందున సంబంధిత భూనిర్వాసితులు వెంటనే ఖాళీ చేయాల్సిందిగా వారు కోరారు.

## ముఖ్యమంత్రి రైతు భరోసా ఎక్కడ..??

– బిఆర్ఎస్వి నాయకులు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి డిమాండ్ ..

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, జనవరి 27.**



తెలంగాణ ప్రభుత్వం జనవరి 26న వేస్తామన్న రైతు భరోసా ఎక్కడ పోయిందని,తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి 26 అర్ధరాత్రి నుండి రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ అవుతాయని చెప్పిన మాటలు కేవలం మాటలు గానే మిగిలిపోయాయా.. అని వీణవంక మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేవంత్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వంగా చరిత్రలో మిగిలిపోతుందన్నారు. కేవలం మాటల గారడితో,కాలయాపన చేస్తూ,ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీం వర్తింపచేయ్యాలి

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించిన ఉద్యోగులు.కేంద్ర ప్రభుత్వం సి.పి.ఎస్ కు బదులుగా ప్రవేశపెట్టిన యునైటెడ్ పెన్షన్ స్కీమ్ గెజిట్ విడుదల చేసింది.దీనిని వ్యతిరేకిస్తూ పి.ఆర్.టి.యు తెలంగాణ రాష్ట్ర శాఖ ఆదేశానుసారం సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యు.పి.ఎస్ లో చేరొద్దని ప్రభుత్వం



మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఓ.పి.యస్ ఇవ్వాలని మెట్ పల్లి మండలం తహశీల్దార్ శ్రీ శ్రీనివాస్ గారికి వినతి పత్రం అంద చేశారు. ఈ కార్యక్రమం లో పి.ఆర్.టి.యు మెట్ పల్లి అధ్యక్షుడు బాలకిషన్, ప్రధాన కార్యదర్శులు జి. గంగా ప్రసాద్, యూనియన్ మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులు యం. గణేష్, ఎన్ అనూజ, నరేందర్, జగన్ మోహన్, సుధాకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

– బి అంకతి భరత్ సౌజన్యంతో

# కౌన్సిలర్లను, కో ఆప్షన్ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

మేడ్చల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ల పదవి కాలం ముగియనుండడంతో పలువురు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను, కో ఆప్షన్ సభ్యులను మాజి మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గారు నిన్న శాలువాలతో సన్మానించారు.మల్లారెడ్డి నివాసానికి వెళ్లిన కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మ్లారెడ్డిని కలిసి కాసేపు ముచ్చటించారు.గత 5 సంవత్సరాలు చేసిన అభివృద్ధి



కార్యక్రమాలతో పాటు, పలు సేవా కార్యక్రమాలు, ఉద్యమాలను గుర్తు చేసుకున్నారు.5 సంవత్సరాల పదవి కాలం ముగించుకున్న కౌన్సిలర్లకు కో ఆప్షన్ సభ్యులకు మల్లారెడ్డి వీడ్కోలు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, కౌన్సిలర్లు తుడుం గణేష్, ఉమా నాగరాజు, అర్చన సందీప్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు నవీన్ రెడ్డి, మహ్మద్ అలీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో రహదారులే కీలకం..

– భూమి పూజ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...

**కరపత్రం శంకరపట్నం జనవరి 27**

గ్రామాల అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు పేర్కొన్నారు. సోమవారం ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు, కందికట్కూర్, కిష్టారావుపల్లి, వల్లంపట్ల, అనంతారం, ఇల్లంతకుంట, ముస్కానిపేట, సోమారంపేట, అనంతగిరి, దాచారం గ్రామాల్లో ?1.86 కోట్ల ఉపాధి హామీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాలను



మెరుగుపరచడం ద్వారా ప్రజల జీవిత ప్రమాణాలను పెంచడమే తన ధ్యేయం అని తెలిపారు. రోడ్ల నిర్మాణం పూర్తి అయితే ప్రజల ప్రయాణం సులభతరం అవుతుందని, గ్రామీణ ఆర్థిక కార్యకలాపాలు వేగవంతమవుతాయని వివరించారు. ప్రధాన రోడ్ల నుంచి గ్రామాలకు లింక్ రోడ్లు, అప్రోచ్ రోడ్లను నిర్మించేందుకు ప్రాధాన్యతనిస్తూ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. వివిధ గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులు వేగంగా పూర్తవుతుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాల్లో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి. రాఘవ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకటి, అంతగిరి వినయ్ కుమార్, వీరేశం, సురేందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, సత్తవ్వ, కరుణాకర్ రెడ్డి, సంబంధిత అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జున్నుతుల కౌసల్య స్మారకార్థం టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ,పెన్నులు పంపిణీ...

– అమ్మ ఫౌండేషన్ – మల్లారెడ్డిపల్లి

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, జనవరి 27.**

వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన కీ,శే,లు జున్నూతుల కౌసల్య స్మారకార్థం వారి 5 వ వర్ధంతిని పురస్కరించుకొని వారి భర్త జున్నూతుల నారాయణరెడ్డి, వారి కుమారుడు జున్నూతుల రాఘవరెడ్డి ప్రధానమంత్రిసురక్ష అధికారి,చల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 60 మంది విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ,పెన్నులు అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో జున్నుతుల నారాయణరెడ్డి మరియు రిటైర్డ్



ఆర్డీవో రామకృష్ణారెడ్డి ఇప్పలపల్లె గ్రామస్తుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్డీవో రామకృష్ణారెడ్డిమాట్లాడుతూ... నారాయణరెడ్డి ప్రధానమంత్రి ముఖ్య భద్రత అధికారి రాఘవరెడ్డి, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారికి అభినందనలు తెలుపుతూ.. విద్యార్థిని, విద్యార్థులు టీవీలకు ,సెల్ ఫోన్ లకు ఆకర్షితులు కాకుండా మంచి చదువులు చదువుకొని ఉన్నతమైన స్థానంలో ఉండాలనితెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారిని అభినందిస్తూ ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,జున్నూతుల నారాయణరెడ్డి, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్ ,సభ్యులు గంధం సుమన్,దరిపెల్లి మురళి,అంకతి వేణు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## అయిత సత్యనారాయణ మహాప్రస్థానానికి 15,000 రూపాయల విరాళం..

– వాసవి క్లబ్ అధ్యక్షులు రామి డి శ్రీధర్...

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, జనవరి 27.**

వాసవి క్లబ్ వీణవంకకు చెందిన పేద వాసవి క్లబ్ సభ్యుడు అయిత సత్యనారాయణ, జనవరి 26 ఆదివారం స్వర్గస్తులైన, సందర్భంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుల వారు పంపిన 25,000/- రూపాయలు వీరి మహాప్రస్థానానికి అందచేయటం జరిగినది.ఈ కార్యక్రమంలో వాసవీయన్ తంగళ్ళపెల్లి రాజభాస్కర్ ఐపిసీ , రీజియన్ 2 రీజియన్ చైర్పర్సన్ వాసవీయన్ ( ఎల్ ) అయిత రమాదేవి , జోన్ చైర్ పర్సన్ వాసవీయన్ రామిడి శ్రీనివాసు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# ఆమెను తొలగించండి..

## హసీనా కుటుంబంపై బంగ్లా ప్రభుత్వం ప్రతీకారం

**కరపత్రం డెస్క్ జనవరి 27...**

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుటుంబంపై యూనస్ సర్కారు చర్యలు చేపట్టడం మొదలుపెట్టింది.

ఇంటర్నెట్ డెస్క్: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుటుంబాన్ని ఇబ్బందిపెట్టేందుకు అక్కడి ప్రభుత్వం వెనుకాడటం లేదు. ఇప్పటికే పలు కేసుల్లో ఆమె కుటుంబసభ్యుల పేర్లను చేర్చిన యూనస్ సర్కారు తాజాగా ఆమె కుమార్తె సైమా వాజెద్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ పదవి నుంచి తప్పించేలా పావులు కదుపుతోంది. ప్రస్తుతం సైమా డబ్ల్యూహెచ్‌వో ఆగ్నేయ ఆసియా ప్రాంతీయ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈమె దిల్లీ కేంద్రంగా పని చేస్తున్నారు.

వృత్తిరీత్యా సైకాలజిస్ట్ అయిన సైమా.. నాడీ సంబంధ రుగ్మతలపై పని చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ ఆమెను ప్రాంతీయ డైరెక్టర్‌గా ఎంపిక చేసింది. దీంతో 2024 జనవరిలో ఆమె బాధ్యతలు



చేపట్టారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వానికి చెందిన యాంటీ కరప్షన్ కమిషన్(ఏసీసీ) సంస్థ తన దర్యాప్తులో సైమాపై పలు ఆరోపణలు చేసింది. ఇక చర్యలు తీసుకోవడానికి వీలుగా ఆ సంస్థ పావులు కదుపుతోంది. "ఆమెను డబ్ల్యూహెచ్‌వో పదవి నుంచి తప్పించేందుకు ఏసీసీ ఇప్పటికే పలు చర్యలు తీసుకొంది. ఇందులోభాగంగా ఏసీసీ దేశంలోని వైద్య, విదేశాంగశాఖలకు లేఖలు పంపేందుకు అంతా సిద్ధం చేశాం" అని ఓ అధికారి పేర్కొన్నారు.

మరోవైపు షేక్‌హసీనాను అరెస్టు చేయడానికి కూడా బంగ్లాదేశ్ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. అవసరమైతే అంతర్జాతీయ మద్దతు కూడగడతామని వెల్లడించింది. ఈక్రమంలో అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ ఇప్పటికే అరెస్టు వారెంట్లు జారీ చేసింది. ఇక ఆమెను అప్పగించాలని బంగ్లాదేశ్ న్యూదిల్లీకి పలు మార్లు లేఖలు రాసింది.

హసీనా ప్రభుత్వం అనంతరం అధికారం చేపట్టిన మహమ్మద్ యూనస్ హయాంలో భారత్‌తో సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అంతేకాదు.. పాక్‌తో ఢాకా అంటకాగుతోందన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది.

# పరస్పర అవగాహన.. మద్దతే ఇరుదేశాలకు ప్రయోజనం

**భారత్-చైనా పరస్పరం విశ్వాసంతో పనిచేయాలని ఆ దేశ విదేశాంగ మంత్రి వాంగ్‌యీ పేర్కొన్నారు.**

**కరపత్రం డెస్క్ జనవరి 27...**

భారత్, చైనాలు పరస్పర మద్దతు, లక్ష్య సాధనలకు ప్రాధాన్యమివ్వాలని చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యీ అభిప్రాయపడ్డారు. భారత్ విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీతో ఆయన నేడు బీజింగ్‌లో సమావేశమ్యారు. పరస్పరం అనుమానాస్పద దృష్టితో చూడటం, దూరంగా ఉంచడం వల్ల ప్రయోజనం లేదన్నారు. గతేడాది జిన్‌పింగ్-మోదీ జరిగిన సమావేశం తర్వాత పరిణామాల్లో వేగంగా మార్పులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

"అవకాశాలను ఇరు పక్షాలు అందిపుచ్చుకోవాలి. ఇద్దరూ ఒక అడుగు ముందుకేయాలి. మరిన్ని ముఖ్యమైన




జాగ్రత్తలు తీసుకోవాలి. పరస్పరం మద్దతు ఇచ్చుకోవాలి. ఇరు దేశాల ప్రజల ప్రాథమిక ప్రయోజనాల ఆధారంగానే సంబంధాలు ఉంటాయి" అని వెల్లడించారు.

అక్రమ వలసదారులపై ట్రంప్ ఉక్కుపాదం.. గురుద్వారాల్లోనూ తనిఖీలు..!

ఆదివారం విక్రమ్ మిస్త్రీ బీజింగ్ చేరుకొన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఇంటర్నేషనల్ డిపార్ట్‌మెంట్ అధిపతి లూజియాన్‌చావ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరుపక్షాలు ఒప్పందాల అమలుపై అభిప్రాయాలను పంచుకొన్నాయి. ఆ తర్వాత ఆ దేశ విదేశాంగ శాఖ సహాయ మంత్రి సన్ వీడాంగ్‌తో భేటీ అయ్యారు. ఇరుదేశాలకు చెందిన ఉన్నతాధికారులు ఒకే నెలలో రెండు సార్లు సమావేశం కావడం విశేషం.

వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వెంబడి నాలుగేళ్లుగా కొనసాగిన ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ గతేడాది ఇరుదేశాలు కీలక గస్తీ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీనిప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్‌ఏసీ వెంబడి ఇక కొనసాగుతుందని, ఇరుదేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చని రెండు దేశాలు ఒప్పందంలో పేర్కొన్నాయి. దానిలో భాగంగా కీలక ప్రాంతాల నుంచి ఇరుదేశాల సైనికులు తమ మౌలిక సదుపాయాలను, ఇతర సామగ్రిని వెనక్కి తీసుకున్నట్లు ఆర్మీ వర్గాలు ఇటీవల వెల్లడించాయి.

## ఏంమిగిలుందో.. ఎలా బతకాలో: నడుచుకుంటూ లక్షలమంది స్వస్థలానికి..!



**కరపత్రం డెస్క్ జనవరి 27...**

ఇంతకాలం ప్రాణాలు అరచేతపట్టుకొని, శరణార్థి శిబిరాల్లో దాతలు పెట్టిన ఆహారంతో బతుకెళ్లదీసిన వారికి.. సొంతప్రాంతానికి వెళ్లే అవకాశం వచ్చింది. పొట్టచేతపట్టుకొని ఎలా వెళ్లామో అలా తిరిగివస్తుంటే.. తమ స్వస్థలంలో తమకంటూ ఏమైనా మిగిలుందో లేదో తెలియని దుస్థితి వారిని వేధిస్తోంది. సొంతింటికి వచ్చినా.. సర్వం శిథిలంగా మారిన ఆ ప్రాంతంలో ఎలాబతకాలో తెలియని ఆందోళన వారి హృదయాలను బరువెక్కిస్తోంది. ఇవన్నీ ఆలోచించుకుంటూ లక్షలాది మంది గాజా ప్రజలు దక్షిణంవైపు నుంచి ఉత్తరం వైపు బారులు తీరి వస్తున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి.

అక్టోబర్ 7, 2023లో ఇజ్రాయెల్ హమాస్ చేసిన దాడి తో వారికి కష్టకాలం మొదలైంది. ఆ దాడికి ప్రతిగా ఇజ్రాయెల్ ప్రతిదాడి మొదలుపెట్టడంతో ఉత్తరగాజా నుంచి సుమారు 10 లక్షల మంది దక్షణాదికి తరలివెళ్లిపోయారు . శరణార్థి శిబిరాల్లో కాలం వెళ్లదీశారు. ఉత్తర ప్రాంతంలో బెంజమిన్ నెతన్యాహు సేనల దాడులతో ఆ ప్రాంతంలో ఉన్న కొద్దిపాటి సౌకర్యాలు శిథిలమయ్యాయి. ఈ ఘర్షణలో హమాస్ అగ్రనాయకత్వం నిర్వీర్యమైంది. ఈ నేపథ్యంలో హమాస్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. దాంతో సుమారు 15 నెలల తర్వాత పాలస్తీనా పౌరులు తమ సొంత ప్రాంతాలవైపు బారులు తీరారు. చేతిలో తమ వస్తువులు పట్టుకొని పిల్లల్ని చంకనేసుకొని మళ్లీ ఇలాంటి పరిస్థితి రాకూడదనుకుంటూ నడుచుకుంటూ వస్తున్న దృశ్యాలు హృదయాలను మెలిపెట్టేస్తున్నాయి.

ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చారు. నిరాశ్రయులుగా మారిన పాలస్తీనీయులకు గాజా పొరుగునే ఉన్న ఈజిప్టు, జోర్డాన్‌లు పునరావాసం కల్పించాలన్నారు. ఈ ప్రతిపాదన వారిని తమ సొంత ప్రాంతానికి శాశ్వతంగా దూరంగా చేస్తుందా..? అనే ఆందోళనా వ్యక్తమైంది. ఇక పాలస్తీనా వాసులు తిరిగి రావడాన్ని హమాస్ విక్టరీగా అభివర్ణించుకుంది.

# డిపార్టేషన్ ప్రక్రియ.. అమెరికా తీరుపై మండిపడ్డ కొలంబియా, బ్రెజిల్

**కరపత్రం డెస్క్ జనవరి 27...**



అక్రమ వలసదారులను ప్రత్యేక విమానాల్లో వారి స్వదేశాలకు పంపించే కార్యక్రమాన్ని అమెరికా కొనసాగిస్తోంది. ఈ క్రమంలో అగ్రరాజ్యం అనుసరిస్తున్న తీరుపై పలు దేశాల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠినంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. అక్రమ వలసదారులను గుర్తించి ప్రత్యేక విమానాల్లో వారి స్వదేశాలకు పంపించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో అగ్రరాజ్యం అనుసరిస్తున్న తీరుపై పలు దేశాల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఇలా వచ్చే వలసదారుల విమానాలను అనుమతించమని కొలంబియా తేల్చి చెప్పింది. మరోవైపు తమ పౌరులకు సంకెళ్లు వేసి ప్రత్యేక విమానాల్లో తీసుకురావడంపై బ్రెజిల్ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

"కొలంబియా వలసదారులను తీసుకువచ్చే అమెరికా విమానాలను మా దేశంలోకి ప్రవేశించకుండా నిషేధిస్తున్నా' అని కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో పేర్కొన్నారు. వలసదారులను గౌరవంగా పంపించేందుకు అమెరికా నిబంధనలు రూపొందిస్తేనే వాటిని అనుమతిస్తామన్నారు. ఇప్పటికే అమెరికా సైనిక విమానాలను వెనక్కి పంపించినట్లు చెప్పారు. అయితే, నేరస్థులుగా చిత్రించకుండా, అమెరికా పౌర విమానాల్లో పంపిస్తే మాత్రం వాటిని అనుమతిస్తామని పెట్రో పేర్కొన్నారు.

మరోవైపు అక్రమ వలసదారులను తిరిగి వెనక్కి పంపించే క్రమంలో అమెరికా అనుసరిస్తున్న విధానంపై బ్రెజిల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలా వలసదారుల చేతులకు సంకెళ్లు వేసి పంపించడాన్ని తీవ్రంగా పరిగణించింది. ఇలా చేయడం వారి ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినట్లేనని స్పష్టం చేసింది. ఇదిలాఉంటే, దేశంలోకి అక్రమంగా ప్రవేశించడంతోపాటు దొంగతనాలకు, హింసకు పాల్పడే వారిని అగ్రరాజ్యం నిర్బంధిస్తున్న సంగతి తెలిసిందే. అధ్యక్షుడి ఆదేశాల మేరకు అమెరికా వ్యాప్తంగా ఇప్పటికే 538 మందికి పైగా అక్రమ వలసదారులను పోలీసులు అరెస్టు చేశారు.

# పాలస్తీనీయులకు పునరావాసం కల్పించాలి.. ఆ దేశాలకు ట్రంప్ పిలుపు!

**కరపత్రం డెస్క్ జనవరి 27...**

ఇజ్రాయెల్ చేపట్టిన భీకర దాడులతో గాజా అతలాకుతలమైంది. పెద్దఎత్తున నిర్మాణాలు నేలమట్టం కావడంతో లక్షలాది మంది పాలస్తీనీయులు నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలోనే ఇటీవల కాల్పుల విరమణ ఒప్పందంతో వారంతా తిరిగి తమ ప్రాంతాలకు చేరుకుంటున్నారు. ఈ పరిణామాల నడుమ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చారు. నిరాశ్రయులుగా మారిన పాలస్తీనీయులకు గాజా పొరుగునే ఉన్న ఈజిప్టు, జోర్డాన్‌లు పునరావాసం కల్పించాలన్నారు. ఇప్పటికే జోర్డాన్ రాజు అబ్దుల్లా-తో ఫోన్ కాల్ సందర్భంగా ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు తెలిపారు."గాజా ప్రాంతం శిథిలాల కుప్పగా మారింది. అక్కడున్న ప్రతీది నాశనమైంది. ప్రజలు చనిపోతున్నారు. ఈ క్రమంలోనే వారికి ఆశ్రయం కల్పించేందుకు అరబ్ దేశాలతో కలిసి వేరే ప్రాంతంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని భావిస్తున్నా. అక్కడ వారు శాంతియుతంగా జీవించవచ్చు. ఈ పునరావాసం తాత్కాలిక కాలానికే పరిమితం కావచ్చు.. లేదా దీర్ఘకాలం కొనసాగొచ్చు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈజిప్టు అధ్యక్షుడితోనూ దీనిపై చర్చిస్తానని తెలిపారు. ఈజిప్టు, జోర్డాన్‌లు ఈ విషయంపై స్పందించాల్సి ఉంది. ఐరాస వివరాల ప్రకారం.. జోర్డాన్‌లో ఇప్పటికే దాదాపు 24 లక్షలమంది పాలస్తీనా శరణార్థులు ఆశ్రయం పొందుతున్నారు.

## కృత్రిమ మేధతో పనిచేసే క్షిపణులు మోహరించిన ఇరాన్..!



**కరపత్రం డెస్క్ జనవరి 27...**

ఇరాన్ తాజాగా కృత్రిమమేధ సాయంతో పనిచేసే క్షిపణులను మోహరించింది. కృత్రిమ మేధ ఆధారంగా పనిచేసే అత్యాధునిక క్షిపణులను ఇరాన్ గల్ఫ్ ప్రాంతంలో మోహరించింది. ఈ విషయాన్ని ఆ దేశ ప్రభుత్వ రంగ మీడియా వెల్లడించింది. "ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ ఘెహమ్, అల్మాస్ క్షిపణులను ప్రయోగించింది. ఇవి కృత్రిమ మేధ ఆధారంగా పనిచేస్తాయి. ప్రయోగం సందర్భంగా ఇవి విజయవంతంగా లక్ష్యాలను ఛేదించాయి" అని ఐఆర్‌ఎన్‌ఏ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. ఘెహమ్, అల్మాస్ క్షిపణులను ఇరాన్ దేశీయంగానే అభివృద్ధి చేసింది. ఇటీవల బుషెహర్, ఖుజెస్థాన్ ప్రాంతాల్లో వరుసగా చేపట్టిన యుద్ధ విన్యాసాల్లో వీటి సామర్థ్యాన్ని పరీక్షించింది. ఈ ప్రాంతంలో ఆ దేశ అణు విద్యుత్తు ప్లాంట్ ఉండటంతోపాటు.. పెట్రోకెమికల్ కాంప్లెక్సులున్నాయి. ఇప్పటికే ఇరాన్ కృత్రిమమేధ సాయంతో 1,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే క్షిపణులను కూడా అభివృద్ధి చేస్తోంది. ఏఐపై పట్టు సాధించాలని ఇటీవల ఇరాన్ సుప్రీం లీడర్ అయాతుల్లా అలీఖమేనీ వెల్లడించిన నేపథ్యంలో ఈ పరీక్షలు జరగడం విశేషం. 1979 నుంచి ఈ దేశం వరుసగా పలు రకాల మిస్సైల్స్‌ను అభివృద్ధి చేస్తూ వస్తోంది.

## ఊపిరిపీల్చిన కాలిఫోర్నియా .. కార్చిచ్చు ప్రభావిత ప్రాంతాల్లో వర్షాలు




**కరపత్రం డెస్క్ జనవరి 27...**

ఊపిరిపీల్చిన కాలిఫోర్నియా .. కార్చిచ్చు ప్రభావిత ప్రాంతాల్లో వర్షాలు అదుపులోకి వచ్చిన మంటలు లాస్ ఏంజిల్స్: కార్చిచ్చు సృష్టిస్తున్న బీభత్సంతో గత కొద్ది రోజులుగా అతలాకుతలం అవుతున్న దక్షిణ కాలిఫోర్నియా ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వైల్డ్ ఫైర్ ప్రభావిత ప్రాంతాల్లో శనివారం వర్షాలు కురిశాయి. దీంతో మంటలు అదుపులోకి వచ్చాయి. అగ్నికీలలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమిస్తున్న ఫైర్ ఫైటర్లు కాసింత ఉపశమనం పొందారు. దక్షిణ కాలిఫోర్నియాలో ఈ సీజన్ లో తొలిసారి వర్షం కురిసింది. వచ్చే మూడు రోజుల్లో 2.5 సెంటీమీటర్ల వర్షం కురవవచ్చని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.కాగా.. వర్షాలు కురిసి మంటలు అదుపులోకి వచ్చినా కార్చిచ్చు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు కొత్త సమస్యలు వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరించారు. లాస్ ఏంజిల్స్ లోని వేల సంఖ్యలో ఇండ్లు, వాహనాలు అగ్నికీలలకు బూడిదగా మారాయి. అలాగే, కొండ ప్రాంతాల్లో చెట్లన్నీ కాలిపోయి బూడిదకుప్పగా మారాయి. ఈ కొండ ప్రాంతాల నుంచి ప్రవహించే విషపూరిత బూడిదతో కొత్త సమస్యలు రావచ్చని, రాబోయే రోజుల్లో పరిస్థితులు మరింత దిగజారవచ్చని నిపుణులు చెబుతున్నారు. "ఇండ్లు, వాహనాలు, ఎలక్ట్రిక్ వస్తువులు, ఫర్నిచర్, గృహోపకరణాలు తదితర వస్తువులు మంటల్లో కాలిపోయాయి.

వాటి నుంచి విషపూరితమైన వాయువులు వెలువడే ప్రమాదం ఉంది. కాబట్టి, స్థానికులు ప్రొటెక్టివ్ గేర్లు ధరించి ఇండ్లను శుభ్రం చేసుకోవాలి. అలాగే, కొండప్రాంతాల నుంచీ ప్రవహించే విషపూరితమైన బూడితోనూ ముప్పు పొంచి ఉంది" అని ఎక్స్ పర్ట్స్ తెలిపారు. కాగా.. మంటల్లో కాలిపోయిన వ్యర్థాలను తొలగించడంలో అధికారులు తలమునకలయ్యారు. వ్యర్థాలను సాధ్యమైనంత త్వరగా శుభ్రం చేయాలని లాస్ ఏంజిల్స్ మేయర్ కారెన్ బాస్ ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## నీళ్లు, ప్లాస్టిక్ తో పెట్రోల్ తయారు చేసిన కొరియా సైంటిస్టులు

**కరపత్రం డెస్క్ జనవరి 27...**

ప్రపంచ వ్యాప్తంగా అందరి జీవితాల్లో ప్లాస్టిక్ వినియోగం అనేది కామన్ అయిపోయింది. ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి ఎంతో నష్టం వాటిల్లుతున్నది. ఆ ప్లాస్టిక్ పొల్యూషన్ కు చెక్ పెట్టేందుకు పరిశోధనలు కొనసాగుతున్నాయి. ప్లాస్టిక్‌ను కరిగించి వాటితో రోడ్లేసే దానిపై ప్రయోగాలు జరుగుతున్నాయి. రీ సైక్లింగ్ వ్యవస్థలూ ఉన్నాయి. తాజాగా దక్షిణ కొరియాకు చెందిన సైంటిస్టులు.. ఆ ప్లాస్టిక్ నుంచే పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాలు తయారు చేస్తున్నారు. దానికి కావాల్సిందల్లా కేవలం నీళ్లే. సౌత్ కొరియాకు చెందిన సియోల్ నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ పరిశోధకులు ఈ దిశగా ప్రయోగాలు చేసి సక్సెస్ అయ్యారు. దాదాపు 97శాతం వరకు ప్లాస్టిక్ వేస్టేజ్‌ను ఫ్యూయెల్‌గా మార్చారు. ప్లాస్టిక్, నీళ్లను కలిసి ఇంధనం తయారు చేస్తున్నారు. ఎలా సాధ్యమైంది ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏటా 40 కోట్ల టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతున్నది. అందులో ఎక్కువగా పాలీఓలిఫిన్ అనే రకం ప్లాస్టిక్ వాడకమే ఎక్కువగా ఉంటున్నది. ఆ ప్లాస్టిక్ వేస్ట్‌ను నీళ్లతో కలిపి రుథీనియం జియోలైట్ వై అనే కేటలిస్టులతో రియాక్ట్ అయ్యేలా చేశారు. కేటలిస్ట్ రియాక్షన్‌తో ఆ మిశ్రమంలోని నీళ్లు ప్లాస్టిక్‌ను పెట్రోల్, గ్యాసోలిన్, డీజిల్‌గా మార్చేలా చేశారు. ప్లాస్టిక్, రుథీనియం మిశ్రమంలో నీటిని కలపడంతో కార్బన్ ఎఫిషియెన్సీ పెరిగిందని గుర్తించారు. నీటితో ఆ మిశ్రమంలో చైన్ రియాక్షన్ మెకానిజమ్స్ మారిపోయాయని కనుగొన్నారు.

అంతేగాకుండా, నీటిని యాడ్ చేయడంతో బొగ్గు ఎక్కువగా రాకుండా.. కేటలిస్టుల పనితీరు మరింత మెరుగుపడిందని తేల్చారు. ఆర్థికపరంగా కూడా ఇది చాలా తక్కువ ఖర్చుతో కూడుకున్నదని అంటున్నారు.